## ఎండపల్లిలో రోడ్డు ప్రమాదం,వ్యక్తి మృతి,?



**ఎండపల్లి, జులై 10 ప్రజా జ్యోతి** ఎండపల్లిలో రోడ్డు ప్రమాదం,లో వ్యక్తి మృతి, చెందిన సంఘటన చోటు చేసుకుంది వెల్గటూర్ ఇంచార్జి ఎస్ ఐ రవీందర్ కథనం మేరకు పెద్దపల్లి జిల్లా,సుల్తానాబాద్ మండలం మడక గ్రామానికి చెందిన నూనె రాజు (45) తన ద్విచక్ర వాహనం పై వెల్గాటూర్ నుంచి ధర్మారం వైపు వెళ్తుండగా మార్గమధ్యలో ఎండపల్లి తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బుంక్ వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను నడుపుతున్న జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేటకు చెందిన ఆరేల్లి ఈశ్వర్ తన ట్రాక్టర్ ని అతివేగంగా, ఆజాగ్రతగా నడిపి, ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా కిందపడడంతో , తన తండ్రి తలకు తీవ్రగాయం కాగా అక్కడికక్కడే మృతి చెందాడని మృతుని కూతురు పెసరి శ్వేత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు ,దర్యాప్తు లో భాగంగా మృతదేహాన్నీ పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు,



## ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు

# తావుండకూడదు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- పెద్దపల్లిలోని 33వ వార్డు,19వ వార్డు లో ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్
- .మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి ప్రతినిధి, జూలై 10 ప్రజా జ్యోతి; పెద్దపల్లి జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు నమోదు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించా రు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని పెద్ద మసీదు సమీపంలోని 33వ వార్డు భారత్ నగర్, 19వ వార్డు బండారికంట లో జరుగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించే ఈ ప్రక్రియలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి ఫారాలను సేకరించేటప్పుడు ఎటువంటి తప్పులు దొర్లకుండా

## ప్రభుత్వ ఆసుపత్రిలో ..

# అరుదైన శస్త్ర చికిత్స

హుజురాబాద్, జులై 10, ప్రజా జ్యోతి హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం అరుదైన శస్త్ర చికిత్స చేసి కణితి తొలగించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణికుంట్ల కొమరమ్మ అనే మహిళ గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. చికిత్స కోసం గత రెండు రోజుల క్రితం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. పరీక్షలన్ని నిర్వహించిన అనంతరం కడుపులో కణతి ఉందని శస్త్ర చికిత్స అవసరమని చెప్పారూ. దీంతో ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీకాంత్ రెడ్డి శస్త్ర చికిత్స చేసి సుమారు నాలుగు కిలోల



## చల్లూరు పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**వీణవంక, జూలై 10 (ప్రజాజ్యోతి** వీణవంక మండలం చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు సరిగా అందడం లేదన్న గ్రామస్తుల ఫిర్యాదుతో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉండటంతో ఒక్క వైద్యుడితోనే సేవలు కొనసాగుతున్నాయని గుర్తించిన ఎమ్మెల్యే, జిల్లా వైద్యా

## కాళేశ్వరంపై మొసలికన్నీరు కారుస్తున్న కేసీఆర్ కేటీఆర్ హరీష్,రావు లు




వేములవాడ,జులై,10:ప్రజాజ్యోతి. వేములవాడఎమ్మెల్యేప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ప్రెస్ మీట్ లోమాట్లాడుచు2019సంవత్సరంలోకాలేశ్వరం ప్రాజెక్టు ఉంది ఆ రోజుల్లో ఎక్కడ పంటవాడిన కాలేశ్వరం నీళ్లతోనే పంట పండిందన్న కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు 21 అక్టోబర్ 2023

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలే కీలకం

- కరీంనగర్ కమిషనరేట్‌లో నిఘా విస్తరణ
- మూడు గ్రామాల్లో 21 సీసీ కెమెరాలు ప్రారంభం
- మరో 700 కెమెరాలకు ప్రణాళిక
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



# ఇల్లంతకుంట మండలంలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం

**– 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా తగ్గిస్తే ప్రభుత్వంపై ఉద్యమం తప్పదు**

**ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్**



**ఇల్లంతకుంట జూలై 10(ప్రజజ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్రప్రభుత్వం నిమ్మకు నీరు ఎట్టనట్టు వ్యావహరించడం బాధాకరమనీ అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రనీ ఆరోపించారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను 7వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిపిసిసి చీ ప్ నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేం అధికారంలోకి వస్తే విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంపై అంతర్యం ఏమిటనే ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని అన్నారు. బంద్ కు సహరించిన విద్యార్థులకు, పాఠశాల , కళశాలకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, మరియు చరణ్,కార్తీక్, మహేష్,రాజు,అనిల్,ఈశ్వర్, జానీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కే.కే. మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం రాష్ట్ర నాయకులు కనమెని చక్రధర్ సమక్షంలో, మండల మాజీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డితో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి కే.కే. మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కే.కే. మహేదర్ రెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

## కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎల్లారెడ్డిపేట జూలై 10 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సాయిబాబా గుడిలో ఈరోజు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన సర్దార్ గంగా సాయిబాబా దేవాలయంలో అర్చన చేసి కార్యకర్తలు కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుడిది రాజేందర్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య వైస్ చైర్మన్ గుండాట రామ్ రెడ్డి ,కల్లూరు బాపురెడ్డి ,మేడిపల్లి జ్యోతి,లక్ష్మి, స్రవంతి, సరోజ , సద్ది లక్ష్మి లక్ష్మారెడ్డి ,చెట్పల్లి బాలయ్య ,తిరుపతిరెడ్డి ,లక్ష్మారెడ్డి ,గౌస్ ,దండ శ్రీనివాస్ జజ్జత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# కేకే జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట జూలై ( 10 ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హమీదుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకొని కేకును కాంగ్రెస్ శ్రేణుల సమక్షంలో కట్ చేసి టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ,ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు,హమీద్ లు మాట్లాడుతూ,, అసలు సిసలైన తెలంగాణ వాది ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తూ సాదాసీదా జీవితం గడిపే వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినా ప్రజల పక్షాన ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత కూడా నిజాయితీగా ఉన్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు రాకముందే ఉద్యమ కారుడిగా తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేశాడని,వామపక్ష భావజాలం కలిగి అట్టడుగు ప్రజలకు సేవ చేసిన చరిత్ర మహేందర్ రెడ్డి కే దక్కుతున్నదన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక సిరిసిల్ల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అట్టడుగు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్న వ్యక్తి మహేందర్ రెడ్డి అన్నారు. మహేందర్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని పర్శ హన్మాండ్లు హమీదులు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు గంగి స్వామి రాజనర్సింహారెడ్డి, చేకూరి మహేష్, బలరాం రెడ్డి, అంజా గౌడ్, ఎలుక రాజు,నర్సింలు, శెట్టి రవి, అంజిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, పోచయ్య, నాంపల్లి, శ్రీనివాస్, లక్ష్మణ్ ,శంకర్, అజం, లక్ష్మణరావు, భగవంతు రావు, భాస్కర్, భాస్కర్ నాయక్, రాజయ్య, వెంకటి, బాల్ రెడ్డి ,అన్నీ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల ప్రగతికి కార్యాచరణ..



**– పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా నిర్వహించిన ఎంపీడీవో బద్రి శైలజరాణి**

**రామగిరి, శుక్రవారం (ప్రజాజ్యోతి):** రామగిరి మండలంలో పంచాయతీ కార్యదర్శులతో గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఎంపీడీవో బద్రి శైలజరాణి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీ, చేయూత పెన్షన్లకు 100 శాతం ఫోటో ఆథెంటికేషన్ పూర్తి చేయడం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను గెజిటెడ్ అధికారుల ద్వారా ధృవీకరించడం, వర్షాకాలంలో అంటువ్యాధులు నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం, ప్రతి ఇంటిలో తడి, పొడి సహా నాలుగు రకాలుగా చెత్తను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడం, జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి గ్రామానికి ఊటకుంట ఏర్పాటు చేయడం, వన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం, అలాగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి గ్రామ పంచాయతీలో హెల్ప్డెస్క్ఏర్పాటు చేసి బీఎల్వోలకు పూర్తి సహకారం అందించాలని అధికారులకు సూచించారు. సమా వేశంలో ఎంపీడీఓ శైలజరాణి, వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్, ఎంపీవో సమ్మిరెడ్డి, ఎంఈఓ కొమురయ్య, హెల్త్ సూపర్వైజర్తో పాటు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డిపేట జూలై 10 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సాయిబాబా గుడిలో ఈరోజు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన సర్దార్ గంగా సాయిబాబా దేవాలయంలో అర్చన చేసి కార్యకర్తలు కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుడిది రాజేందర్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య వైస్ చైర్మన్ గుండాట రామ్ రెడ్డి ,కల్లూరు బాపురెడ్డి ,మేడిపల్లి జ్యోతి,లక్ష్మి, స్రవంతి, సరోజ , సద్ది లక్ష్మి లక్ష్మారెడ్డి ,చెట్పల్లి బాలయ్య ,తిరుపతిరెడ్డి ,లక్ష్మారెడ్డి ,గౌస్ ,దండ శ్రీనివాస్ జజ్జత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఆధునిక మార్కెట్ యార్డు నిర్మాణమే లక్ష్యం..

### పనులను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న



కరీంనగర్ కలెక్టరేట్,జూలై 10( ప్రజాజ్యోతి ) కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ యార్డును ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చేపట్టిన పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న శు క్రవారం పరిశీలించారు. మార్కెట్ యార్డులో పేరుకుపోయిన చెత్తను పూర్తిస్థాయిలో తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుక ు కొద్దిరోజుల క్రితం ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమం పురోగతిని ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ, మార్కెట్ యార్డును రైతులు, వ్యాపారులు, హమాలీలు సౌకర్యవంతంగా వినియోగించుకునేలా ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. యార్డులోని చెత్త కుప్పలను పూర్తిగా తొలగించి పరిశు భ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావాలని అధికారులకు సూచించిన ఆయన, మార్కెట్ యార్డు రూపురేఖలను మార్చేలా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు మార్కెట్ కమిటీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పరిశుభ్రత, సౌకర్యాలు, ఆధునిక వసతులకు ప్రాధాన్యం ఇస్తూ కరీంనగర్ మార్కెట్ యార్డును రాష్ట్రంలో ఆదర్శ మార్కెట్ యార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆకుల నరసన్న పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



హుజురాబాద్, జులై 10, ప్రజా జ్యోతి హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం అరుదైన శస్త్ర చికిత్స చేసి కణితి తొలగించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణికుంట్ల కొమరమ్మ అనే మహిళ గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. చికిత్స కోసం గత రెండు రోజుల క్రితం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. పరీక్షలన్ని నిర్వహించిన అనంతరం కడుపులో కణతి ఉందని శస్త్ర చికిత్స అవసరమని చెప్పారూ. దీంతో ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీకాంత్ రెడ్డి శస్త్ర చికిత్స చేసి సుమారు నాలుగు కిలోల బరువు గల కణతిని తొలగించారు. ప్రస్తుతం మహిళా ఆరోగ్య పరిస్థితి మెరుగుపడింది.

# ఘనంగా కేకే జన్మదిన వేడుకలు



గంభీరావుపేట జూలై ( 10 ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్ష హన్మాండ్లు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హమీదుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకొని కేకును కాంగ్రెస్ శ్రేణుల సమక్షంలో కట్ చేసి టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ,ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు,హమీద్ లు మాట్లాడుతూ,, అసలు సిసలైన తెలంగాణ వాది ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తూ సాదాసీదా జీవితం గడిపే వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినా ప్రజల పక్షాన ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత కూడా నిజాయితీగా ఉన్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు రాకముందే ఉద్యమ కారుడిగా తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేశాడని,వామపక్ష భావజాలం కలిగి అట్టడుగు ప్రజలకు సేవ చేసిన చరిత్ర మహేందర్ రెడ్డి కే దక్కుతున్నదన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక సిరిసిల్ల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అట్టడుగు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్న వ్యక్తి మహేందర్ రెడ్డి అన్నారు. మహేందర్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని పర్ష హన్మాండ్లు హమీదులు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు గంగి స్వామి రాజనర్సింహారెడ్డి, చేకూరి మహేష్, బలరాం రెడ్డి, అంజా గౌడ్, ఎలుక రాజు,నర్సింలు, శెట్టి రవి, అంజిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, పోచయ్య, నాంపల్లి, శ్రీనివాస్, లక్ష్మణ్ ,శంకర్, అజం, లక్ష్మణరావు, భగవంతు రావు, భాస్కర్, భాస్కర్ నాయక్, రాజయ్య, వెంకటి, బాల్ రెడ్డి ,అన్నీ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల ప్రగతికి కార్యాచరణ..

### – పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా నిర్వహించిన ఎంపీడీవో బద్రి శైలజరాణి



రామగిరి, శుక్రవారం (ప్రజాజ్యోతి): రామగిరి మండలంలో పంచాయతీ కార్యదర్శులతో గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఎంపీడీవో బద్రి శైలజరాణి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీ, చేయూత పెన్షన్లకు 100 శాతం ఫోటో ఆథెంటికేషన్ పూర్తి చేయడం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను గెజిటెడ్ అధికారుల ద్వారా ధృవీకరించడం, వర్షాకాలంలో అంటువ్యాధులు నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం, ప్రతి ఇంటిలో తడి, పొడి సహా నాలుగు రకాలుగా చెత్తను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడం, జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి గ్రామానికి ఊటకుంట ఏర్పాటు చేయడం, వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం, అలాగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి గ్రామ పంచాయతీలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ శైలజరాణి, వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్, ఎంపీవో సమ్మిరెడ్డి, ఎంఈఓ కొమురయ్య, హెల్త్ సూపర్‌వైజర్‌తో పాటు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తాడూరు రైతు వేదికలో చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన సదస్సు



తంగళ్ళపల్లి జులై 10 (ప్రజా జ్యోతి) వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతు విజ్ఞాన కేంద్రం,రాజన్న సిరిసిల్ల,అఖిల భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో తాడూరు రైతు వేదికలో చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. సాయి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు చిరుధాన్యాల ప్రాముఖ్యత,వాటి పోషక విలువలు,సాగు పద్ధతుల ు, అధిక దిగుబడులు సాధించే మెళకువలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,జిల్లా ఉద్యాన అధికారి శరత్ పాల్గొని, రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అఖిల భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ ఎ. శ్రీని వాస్,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,పెద్దపల్లి కోఆర్డినేటర్ డాక్టర్ ఓ. సంపత్ చిరుధాన్యాల సాగులో నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సంజీవ్,ఏఈఓ లక్ష్మణ్,తాడూరు సర్పంచ్ సదానందం,అంకుసాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మీపూర్ సర్పంచ్ సాయి,పరశురాం సర్పంచ్ పాపయ్యపల్లి ప్రేమ్ కుమార్ గోపాలరావుపల్లి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలే కీలకం

- కరీంనగర్ కమిషనరేట్‌లో నిఘా విస్తరణ
- మూడు గ్రామాల్లో 21 సీసీ కెమెరాలు ప్రారంభం
- మరో 700 కెమెరాలకు ప్రణాళిక
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం, జూలై 10, (ప్రజాజ్యోతి):** శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల నిఘా అత్యంత కీలకమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పేర్కొన్నారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి గ్రామం,పట్టణాన్ని సీసీ కెమెరాల నిఘా పరిధిలోకి తీసుకురావడమే పోలీసుల లక్ష్యమని తెలిపారు. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఖాసీంపేట,పరువెల్ల,గునుకుల కొండాపూర్ గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 21 సీసీ కెమెరాలను శుక్రవారం సీపీ ప్రారంభించారు. ఖాసీంపేటలో 9,పరువెల్లలో 8,గునుకుల కొండాపూర్‌లో 4 కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గన్నేరువరం పోలీసుల ఆధ్వర్యంలో ఖాసీంపేటలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను సీపీ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు,గ్రామ ప్రజలతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై సూచనలు చేశారు. కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని,రాబోయే రోజుల్లో మరో 700 కెమెరాలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని సీపీ తెలిపారు. యువత సైబర్ నేరాలు,ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గేమింగ్ అలవాట్లతో పలువురు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తీవ్ర పరిణామాలకు గురవుతున్నారని,తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని కోరారు. రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే వారికి ప్రభుత్వం 'రహవీర్ పథకం' ద్వారా రూ. 25 వేల నగదు బహుమతి అందిస్తుందని సీపీ వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఖాసీంపేట సర్పంచ్ చంద్రయ్య, పరువెల్ల సర్పంచ్ లక్ష్మి-రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలకు సీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సీఐ బొల్లం రమేష్,గన్నేరువరం ఎస్సై ఆవుల నరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది,గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సివిల్స్ కోచింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉచిత శిక్షణ
- కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్




**పెద్దపల్లి ప్రతినిధి, జూలై10 ప్రజాజ్యోతి;** తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని టీజీఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్ 2026--27) పరీక్షలకు రెసిడెన్షియల్ విధానంలో ఉచిత కోచింగ్ నిర్వహించనున్నట్లు ఎస్సీ స్టడీ సర్కిల్ కరీంనగర్ జిల్లా డైరెక్టర్ బండ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు ఈ కోచింగ్‌కు అర్హులని తెలిపారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 3 లక్షలకు మించకూడదని పేర్కొన్నారు. ప్రవేశం కోసం జూలై 29న ఆబ్జెక్టివ్ విధానంలో ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో పార్ట్--ఏ (జనరల్ స్టడీస్)కు 200 మార్కులు, పార్ట్--బీ (సీఎస్ఏటీ)కు 100 మార్కులు కేటాయించినట్లు చెప్పారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు జూలై 19 చివరి తేదీ అని వెల్లడించారు. గతంలో కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ లేదా ఇతర ప్రభుత్వ స్టడీ సర్కిళ్లలో 2, 3 లేదా 5 నెలల ఉచిత శిక్షణ పొందిన అభ్యర్థులు కూడా ఈ కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 1980 నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తున్న టీజీఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా ఇప్పటివరకు 437 మంది అభ్యర్థులు సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించారని పేర్కొన్నారు. వీరిలో 52 మంది ఐఏఎస్, 56 మంది ఐపీఎస్, ఇద్దరు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారులు, 327 మంది ఇతర కేంద్ర సర్వీసుల్లో ఎంపికైనట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 040-23546552, 8121626423 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని, ్ంంఎంఎవఇఖఎంఏస్త్రఘిఅశ్రీ.ఆశీఎకు ఈమెయిల్ చేయవచ్చని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా సమర్పించాలని బండ శ్రీనివాస్ కోరారు. ఆయన వెంట వెన్న రాజా మల్లయ్య ఉన్నారు.

## చల్లూరు పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**వీణవంక, జూలై10 (ప్రజాజ్యోతి** వీణవంక మండలం చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు సరిగా అందడం లేదన్న గ్రామస్తుల ఫిర్యాదుతో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉండటంతో ఒక్క వైద్యుడితోనే సేవలు కొనసాగుతున్నాయని గుర్తించిన ఎమ్మెల్యే, జిల్లా వైద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడి డిప్యూటేషన్‌పై ఉన్న సిబ్బందిని వెంటనే తిరిగి విధుల్లోకి రప్పించాలని ఆదేశించారు. వారం రోజుల్లో మరోసారి తనిఖీ చేస్తానని, అప్పటిలోపు వైద్య సేవలు, సిబ్బంది హాజరు, పరిశుభ్రతలో స్పష్టమైన మెరుగుదల కనిపించాలని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్య సిబ్బంది బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ బంద్



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 10 ప్రజా జ్యోతి;** విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన , వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శనిగారపు రజనీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పన, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్ పోస్టుల భర్తీ, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ాఖీ× జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి అ-రవింద్, నాయకులు నరేష్, రాజ్‌కుమార్, సంజీవ్, అభినవ్, ప్రవీణ్, ప్రమోద్, నాగరాజు, రాకేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## రచ్చపల్లిలో 6 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కల నాటారు.

- ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచన




**ధర్మారం, జూలై 10(ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామంలో శుక్రవారం గాగిరెడ్డి సునంద,గాగిరెడ్డి హేమలతలకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 6 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కల నాటకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రామయ్యపల్లి గ్రామ సర్పంచ్ మూల మంగా మల్లేష్ చేతుల మీదుగా ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు ముందుకు రావాలని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు,ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయం పొందాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాగే 2022 సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ప్రస్తుతం రెండో విడత పంట కోతలు పూర్తి చేసి మంచి దిగుబడులు సాధించిన రైతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి విజయాన్ని ఆదర్శంగా తీసుకుని మరిన్ని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాగిరెడ్డి దిలేశ్వర్ రెడ్డి,తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ సీఈవో కేషు కల్యాంకర్,ఉద్యాన డివిజన్ అధికారి సుంక మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి బి. మహేష్, ఫీల్డ్ ఆఫీసర్ కొండా హరీష్, రతులు ఆరే నరసయ్య,చెరుకుతోట శంకరయ్య,ఏనుగు ఎల్లారెడ్డి, చెరుకుతోట మల్లయ్యతో పాటు పలువురు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం...

**పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి..**

**మల్లారపు ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి..**



**సిరిసిల్ల టౌన్ జూలై 10(ప్రజాజ్యోతి):**ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ 12 నాటికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర సౌకర్యాలను అందజేస్తామని ప్రకటించినప్పటికీ, పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు పూర్తిస్థాయిలో అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాలలో కూడా కొన్ని టైటిల్స్ అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో కూడా అనేక సమస్యలు కొనసాగుతున్నాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు పెంచకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం కష్టంగా మారిందన్నారు. కాబట్టి మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయని, పుస్తకాలు, నోట్‌బుక్స్, బెల్టులు, టైలు, షూలు, సాక్సులు తదితర వస్తువులను విద్యార్థులపై బలవంతంగా కొనుగోలు చేయిస్తున్నాయని విమర్శించారు. పాఠశాలలకు ఆకర్షణీయమైన పేర్లు జోడించి ప్రచారం చేస్తూ, నర్సరీ స్థాయి నుంచే లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల పాఠశాలలుగా కుదించే ప్రతిపాదన ప్రభుత్వ విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి పాఠశాలల సంఖ్యను తగ్గించకుండా, జనాభా ప్రాతిపదికన కొత్త ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసి, ఇప్పటికే ఉన్న పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని కోరారు. జిల్లాలో అద్దె భవనాల్లో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు మరియు సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటికి సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడం వల్ల ముఖ్యంగా ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాబట్టి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ జిల్లా నాయకులు ముబారక్, మహేష్, నిఖిల్, అన్వేష్, రాహుల్, సా యి, శివ, వెన్నెల, అఖిల, స్నేహిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పామ్

**--102 ఎకరాల్లో మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్**



**పెద్దపల్లి ప్రతినిధి జులై 10 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లాలో 102 ఎకరాల్లో మెగా ఆయిల్‌పామ్ నాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన ఒ పట్టు పరిశ్రమల అధికారి శ్రీ గడ్డం శ్యామ్ ప్రసాద్ గారు పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన శ్రీ గౌరవెల్లి రవీందర్ రావు గారి 4.5 ఎకరాల పొలంలో నిర్వహించిన ఆయిల్‌పామ్ నాట్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు సంవత్సరాల క్రితం ఆయిల్‌పామ్ సాగు చేపట్టిన రైతులు ప్రస్తుతం మంచి దిగుబడులు, అధిక ఆదాయం పొందుతూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. రైతులకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలైనా ఉద్యాన శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి, అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ పరిష్కరిస్తోందని చెప్పారు. ప్రస్తుతం వాతావరణ మార్పులు, ముఖ్యంగా ఎల్‌నినో ) ప్రభావంతో వర్షపాతం అనిశ్చితంగా మారుతున్న నేపథ్యంలో, తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే సూక్ష్మ సేద్య పద్ధతుల్లో ఆయిల్‌పామ్ సాగు రైతులకు ఒక మంచి ప్రత్యామ్నాయమని వివరించారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో సుమారు నాలుగు ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు పోషక యాజమాన్యం , నీటి యాజమాన్యం తోటల నిర్వహణపై సాంకేతిక సూచనలు అందించారు. తెలంగాణ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆయిల్ కెమ్ ఇండియా లిమిటెడ్ (టాజఔూ) ముఖ్య కార్యనిర్వాహణ అధికారి (జజఔూ) శ్రీ కేషు కల్యాంకర్, ఉద్యాన అధికారి శ్రీ మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి శ్రీ రాము, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ అరవింద్ తదితరులు పాల్గొని రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావుండకూడదు

**: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**..పెద్దపల్లిలోని 33వ వార్డు,19వ వార్డు లో ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**..మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలి**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 10 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు నమోదు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని పెద్ద మసీదు సమీపంలోని 33వ వార్డు భారత్ నగర్, 19వ వార్డు బందారికుంట లో జరుగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించే ఈ ప్రక్రియలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి ఫారాలను సేకరించేటప్పుడు ఎటువంటి తప్పులు దొర్లకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సందేహాలను నివృత్తి చేసేందుకు మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు మున్సిపల్ సిబ్బందిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అలాగే, గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సమైక్య సంఘాల సభ్యుల సహకారంతో ఎన్యూమరేషన్ ఫారాలను ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. ఈ తనిఖీలో ఆర్.డి.ఓ. గంగయ్య,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ విజయ్,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ హెల్పర్ కుటుంబానికి అండగా నిలిచిన విద్యుత్ ఉద్యోగుల సంఘం



**ముస్తాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యుత్ శాఖలో అసిస్టెంట్ హెల్పర్‌గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కే.శే. శ్రీ బొప్ప సుధాకర్ కుటుంబ సభ్యులను తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ. 50,000 విలువైన ఫిక్స్‌డ్ బాండ్ను అందజేసి, భవిష్యత్తులో కూడా తమ సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నర్ర శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మల్లేశం, ట్రెజరర్ రాంబాబు, ఉపాధ్యక్షులు సత్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సతీష్, కిషన్, జిల్లా ఓటీ సభ్యులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై మొసలికన్నీరు కారుస్తున్న కేసీఆర్ కేటీఆర్ హరీష్,రావులు




**వేములవాడ,జులై,10:ప్రజాజ్యోతి.** వేములవాడఎమ్మెల్యేప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ప్రెస్ మీట్ లోమాట్లాడుచు2019సంవత్సరంలోకాళేశ్వరం ప్రాజెక్టు ఉంది ఆ రోజుల్లో ఎక్కడ పంటవాడిన కాళేశ్వరం నీళ్లతోనే పంట పండిందన్న కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు 21 అక్టోబర్ 2023 రోజున టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని కాళేశ్వరం ప్రాజెక్టు క్రుంగింది పగిలింది అప్పటివరకు కాళేశ్వరం గురించి ఎంతో గర్వకారణంగా చెప్పుకున్న కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు కాళేశ్వరం క్రుంగిన తరువాత మీ ప్రభుత్వ హయాంలోని ఒక విచారణ కమిషన్ ఎందుకు వేయలేదు దాన్ని మరమ్మత్తు చేయించాలని ఆలోచన ఎందుకు చేయలేదు . మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చి చేతులు దులుపుకున్నారు తప్ప కాళేశ్వరం ప్రాజెక్టు ఏ విధంగా బాగు చేయాలని ఆలోచన చేయని కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావులు ఈరోజు మీడియా ముందు వారం రోజుల్లోనే కాళేశ్వరాన్ని బాగు చేస్తాం అనడం సిగ్గుచేటు. మీ ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్టు గురించి ఆలోచన చేయని మీ టిఆర్ఎస్ ప్రభుత్వం మీ నాయకులు ఇలా మాట్లాడడం దొంగ ఏడుపులు ఏడవడం ప్రజలన్నీ గమనిస్తున్నారు అది కూలిన సమయంలోనే మీ టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేయుచున్నది అప్పుడు మీరు బాగు చేస్తామంటేఎవరు వద్దనలేదు అప్పుడు మీ ప్రభుత్వం ఉంది కదా కెసిఆర్ నా రక్తం చుక్క నా చెమట చుక్కలు వడిపి కాళేశ్వరం నిర్మాణం చేశానని ప్రగల్భాలు పలికారు చాలా సందర్భాల్లో చాలా మీటింగ్లలో ప్రెస్ మీట్ లో చెప్పారు నా మెదడు ఖర్చుపెట్టి నా కళలశౌధం కాళేశ్వరాన్ని నిర్మించానని చెప్పారు లక్షకోట్ల రూపాయలు ప్రజాధనం గోదావరిలో పోసిన తర్వాత కెసిఆర్ ఎందుకు మౌనంగా ఉన్నాడు ఈ రోజు మీరువచ్చిఎలామాట్లాడగలుగుతున్నారు ఇన్ని రోజులు ఎక్కడికి పోయారు మీ ప్రభుత్వం ఉన్నప్పుడు దాన్ని ఎందుకు బాగు చేయించలేదు మా ప్రజా ప్రభుత్వం మీద విమర్శలు చేయడానికి తప్ప ఎదుటివారి మీద అభండాలు వేయడం తప్ప ఎదుటివారి మీద బాధనంచేయడం తప్ప మీకు ఎలాంటి అవకాశం మా ప్రజా ప్రభుత్వము ఇవ్వడం లేదు. ఆ రోజు మీరు చేసిన తప్పుకు మా ప్రభుత్వం పై నిందలు వేయడం ఎదుటి వారి మీద రుద్దడం మీ యొక్క తప్పును ఎదుటివారికి తగిలించడం మీ నైజమా ఆనవయితా అని అడుగుతున్నాను,మీరే చేసిన తప్పుకు ప్రజల ముందు తప్పయింది ప్రజలారా తెలవక చేసిన పొరపాటును క్షమించండి అని తప్పు ఒప్పుకొని లేంపలేసుకుని క్షమాపణ చెప్పవలసింది పోయి ప్రజలుముందుగుంజీలు తీయవలసింది పోయి కేటీఆర్ హరీష్ రావు ఇంకా తప్పుడు ప్రచారాలుచేస్తూతప్పులు ఒప్పుకోకుండా ప్రజలును తప్పు త్రోవ పటిస్తున్నారు దయ్యాలువేదాలువల్లించినట్టుగామీరుమాటలుమా ట్లాడేమాటలు చూస్తుంటేబాధనిపిస్తుంది ఈసందర్భంగానేనుచెప్పదలచుకున్నది ఏమిటంటే వారం రోజుల్లో నీళ్లు ఇస్తామని అంటున్నారు కదా మీకు ఇచ్చే తెలివి ఉంటే మీ హయాంలో ఆ రోజుల్లో కాళేశ్వరం కుంగింది పగిలిందికదాఆరోజుఎటుపోయారు ఎందుకు నిమ్మకు నీరు ఎత్తినట్టున్నారు కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టు మీరు మా ప్రజా ప్రభుత్వం మీద నిందలు వేయుట బదనాం చేయుట మీరు చేసిన తప్పును మా మీద రుద్దాలని చేసే ప్రయత్నాలు ప్రజలు గమనిస్తున్నారు. కాళేశ్వరం కట్టింది మేము అని చెప్పుకునే మీరు మీ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో లక్ష కోట్లు ఖర్చుపెట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసి మీరు బాగుపడ్డారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు ప్రజలు అందుకే అది గమనించి మా ప్రజాప్రత్వానికి అధికారం ఇచ్చారు ప్రజలకు ఏమి తెలియదు ఈ రెండు సంవత్సరాల లోనే అన్ని మరిచిపోయారు అని మీరు మళ్లీ ప్రజాక్షేత్రంలో వచ్చి లేనిపోని నిందలు వేయడం వల్ల ప్రజలు మోసపోరు మీరు చేసినవి అన్ని ప్రజలకు తెలుసు మీ కుటుంబం మీ ఆగడాలు అన్ని ప్రజలు గమనించే మాకు అధికారం ఇచ్చారు వారం రోజుల్లో ప్రాజెక్టు రిపేరు అయ్యే పని కాదని మీకు తెలిసి ఉండి విమర్శలు చేయడం తగదు 50 వేల మందితో వచ్చి ప్రాజెక్టును రిపేరు చేస్తాం అంటున్నారు కదా నేషనల్ సేఫ్టీ డ్యామ్ సేఫ్టీ అధికారులు చెప్పిన పద్ధతి ప్రకారం వారి సూచనల మేరకు వారు వచ్చి పరిశీలించి మాకు వారు చేసిన చేసిన సూచనలు చూసే తప్పకుండా పాటిస్తున్నాం మీరు మాట్లాడిన మాటలు నీరు ఎటు పంపిస్తారు కాళేశ్వరం నుండి పంపింగ్ ద్వారా సుందిళ్లకు అన్నారం బ్యారేజ్ ఎత్తిపోయేవలసి ఉంది నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు సుందిళ్లబ్యారేజ్అన్నారంబ్యారేజ్ బలహీనంగా ఉన్నాయని చెప్పిన విషయం మీకు తెలియదా నేషనల్ డ్యాం అధికారులు వచ్చి పరిశీలించి చెప్పిన సూచనలు సలహాలు వ్యతిరేకంగా ఏది చేయడం లేదు మీ ఆయాంలోనే సుందిళ్ల పంప్ హౌస్ అన్నారం బ్యారేజ్ పంప్ హౌస్ లు మీరు నీరు విడుదల చేయకపోవడం వల్లనే కదా మునిగిపోయినవి ఆరోజు మీరేం చేశారు మాకు మా ప్రభుత్వానికి రైతులకు మేలు చేయాలని తప్ప ఎలాంటి ఆలోచన లేదు ప్రాజెక్టులు బలహీనముగా ఉన్నప్పుడు అధికారుల సూచన మేరకు పనిచేస్తున్నమే మీ తప్ప వ్యతిరేకించి ఏ పని చేయడం లేదు మాకు ఎలాంటి దురుద్దేశంలేవు త్వరలోనే అధికారులు చెప్పిన ప్రకారం పద్ధతి ప్రకారం దాని నాణ్యతతో పని చేచి మరమ్మత్తులు చేసి రైతులకు నిరందిస్తామని ఈసందర్భంగాతెలియజేయుచున్నాను మీకు అబద్ధాలు చెప్పడం ప్రజలను మోసం చేయడం మభ్యపెట్టడం మసిపూసి మారేడు కాయ చేయడం కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు

## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్, జోనల్ స్థాయి డ్యూటీ మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రతిభ

### - క్రీడాకారులను,పోలీస్ అధికారులను , సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే





**వేములవాడ,జులై,10:ప్రజాజ్యోతి.** మల్కాజిగిరి కమిషనరేట్ వేదికగా జులై 07 నుండి 09 తేదీ వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5 వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 03 పతకాలు ( యోగ లో రిజర్వ్ కానిస్టేబుల్ దేవారాజ్ గోల్డ్ మెడల్, అర్చ్ రెజిలింగ్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ బ్రాంజ్ మెడల్, పవార్ లిఫ్టింగ్ లో ఆర్మడ్ కానిస్టేబుల్ సంతోష్ సిల్వర్) సాధించడం పట్ల జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా కరీంనగర్ వేదిక జరిగిన జోనల్ స్థాయి డ్యూటీ మీట్ లో వివిధ క్యాటగిరీలలో ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ( సిరిసిల్ల రూరల్ సి.ఐ నాగేశ్వరరావు, బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్, వీర్నపల్లి ఎస్.ఐ లక్ష్మణ్, వేములవాడ రూరల్ కానిస్టేబుల్ రాజశేఖర్,ఏ ఆర్ కానిస్టేబుళ్ళు హరీష్, కిరణ్ లను అభినందించాం. ఈసందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో విజేతలకు పతకాలు అందజేసి అధికారులను,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించా రు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు. గెలుపోటములు సహజమని,విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలన్నారు. ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమలోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ సిరిసిల్ల రూరల్ నాగేశ్వరరావు, ఆర్.ఐ అడ్మిన్ సురేష్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# అతివేగంగా, నిర్లక్ష్యంగా బస్సు నడిపి ముగ్గురి మృతికి, పలువురికి తీవ్ర గాయాలకు కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అరెస్ట్ -- రిమాండ్‌కు తరలింపు

**వేములవాడ,జులై,10:ప్రజాజ్యోతి.** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు పరిధిలోని వేములవాడ మండలం అనుపురం గ్రామ శివారులో 09-07-2026న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదానికి సంబంధించి ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. విచారణలో తెలిసిన వివరాల ప్రకారం, మహారాష్ట్ర రాష్ట్రం, చంద్రపూర్ జిల్లా, చెందిన కొంత మంది వ్యవసాయ వలస కూలీలను కొదురుపాక గ్రామానికి చెందిన గంగాధర్ అనిల్ తన టాటా ఆటో ట్రాలి (నం. ఏపి 01 ఏక్ష్ 9735)లో వరి నాటు పనుల నిమిత్తం తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి తీసుకెళ్లి, సాయంత్రం తిరిగి కొదురుపాక గ్రామానికి తీసుకువస్తుండగా అనుపురం గ్రామ శివారులో వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు (నం. టి ఎస్. 23 టి 4700)ను డ్రైవర్ మాలోత్ నరాన్, తండ్రి పుల్యా, నివాసం: నిమ్మపల్లి గ్రామం అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి ఆటో ట్రాలీని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటో ట్రాలీ బోల్తా పడటంతో మహారాష్ట్ర రాష్ట్రం, చంద్రపూర్ జిల్లాకు చెందిన అతుల్ వాసుదేవ్ సోనులే (35), తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. అదేవిధంగా ట్రాలీలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు రంజు(48), అర్చన (37) లు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినారు. మిగతా కూలీలు, ఆటో డ్రైవర్ గంగాధర్ అనిల్ లను 108 అంబులెన్సుల ద్వారా సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి మరియు వేములవాడ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ మాలోత్ నరాన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లా ప్రజలు వాహనాలను నిర్ణీత వేగంతో, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ జాగ్రత్తగా నడపాలని, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల అమాయకుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని పోలీసులు సూచించారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ రాజయ్య

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు



ధర్మారం,జూలై10(ప్రజా జ్యోతి): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పైడిచింతలపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరైన రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సున్నం రాజయ్య శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ఈ అభివృద్ధి పనులను చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగించేందుకు సీసీ రోడ్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రజలు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంజిరాల కవిత, వార్డు సభ్యులు సున్నం దేవేంద్ర, సతీష్, బీసగోని శారద, సంజీవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పెద్దలు డిసగోని తిరుపతి గౌడ్, చొప్పరి గోపాల్, జంజిరాల లక్ష్మీరాజ్యం, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు మీనయ్య పోచాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సార్ ప్రక్రియను పరిశీలించిన సర్పంచ్

- గ్రామపంచాయతీలో 2 వ రోజు హెల్ప్ డెస్క్ నిర్వహణ
- పత్రాలను నింపి బిఎల్ఓ కు సహకరించండి
- సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్



కొనరావుపేట, జూలై.10(ప్రజాజ్యోతి) సార్ ఓటర్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సర్పంచ్ జిన్నా అనుష అనిల్ కుమార్, కోరారు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో సార్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఫారం నింపడానికి ఇబ్బంది పడుతున్నారని గుర్తించిన పాలకవర్గం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఫారం నింపడానికి 2 వ రోజు హెల్ప్ డెస్క్ కార్యక్రమం నిర్వహించామని ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓటర్లు ఆధార్ కార్డు ఓటరు కార్డుతో పాటు ఫోటో తీసుకురావాలని సూచించారు. ఇందులో బి ఎల్ఓ ఎనగంటి దేవేంద్ర, హెల్ప్ డెస్క్ నిర్వాహకులు నందగిరి సాయి గౌడ్, ఏండి రహీం, కారోబార్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మోకనపల్లి శ్రీధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతు భరోసాతో రైతు కళ్లల్లో ఆనందం

- పంట పెట్టుబడికి సహాయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండ
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



చొప్పదండి, జూలై 10(ప్రజాజ్యోతి): రైతులకు పంట పెట్టుబడి సహాయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకం రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎకరాకు రూ. 6,000 చొప్పున రైతు భరోసా నిధులను ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసిందని తెలిపారు. ఒక ఎకరం నుంచి 8 ఎకరాల వరకు అర్హులైన రైతులకు రైతు భరోసా సొమ్ము అందజేసినట్లు చెప్పారు. ఇప్పటికే మండలంలోని అర్హులైన రైతులందరికీ రైతు భరోసా సొమ్ము చేరిందని వెల్లడించారు. పంట సాగు ప్రారంభ సమయంలోనే పెట్టుబడి సహాయం అందించడం వల్ల రైతులకు ఆర్థిక భరోసాకలుగుతుందని, వ్యవసాయ పనులు సకాలంలో ప్రారంభమవుతున్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుంది అని చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అవిరామ కృషి చేస్తున్నారని కొత్తూరి మహేష్ కొనియాడారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఎమ్మెల్యే సత్యం చొరవతోనే చొప్పదండి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు, సీఎం రిలీఫ్ ఫండ్, రైతు భరోసా, రుణమాఫీ, ఇతర సంక్షేమ పథకాలు వేగంగా అమలవుతున్నాయని అన్నారు. రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో వ్యవసాయం పండుగలా మారుతుందని, రైతుల ఆదాయం పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. మార్కెట్ కమిటీ తరపున రైతులకు ఎలాంటి సమస్యలున్నా తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని కొత్తూరి మహేష్ హామీ ఇచ్చారు.

# ప్రజారోగ్యం గాలికి వదిలేసి, మొద్దు నిద్రలో కాంగ్రెస్ ప్రభుత్వం

- చొప్పదండి వంద పడకల ఆసుపత్రి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తి, ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రారంభోత్సవం ఎప్పుడు చేస్తారు
- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



చొప్పదండి, జూలై 10(ప్రజాజ్యోతి): ప్రజారోగ్యం గాలికి వది లేసి, కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, తాను ఎమ్మెల్యేగా చొప్పదండి మండల కేంద్రానికి వంద పడకల ఆసుపత్రికి అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు రూ. 37.5 కోట్లు మంజూరు చేశారని, దాని పనులు దాదాపుగా పూర్తయ్యాయని, ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే దానిని ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఎందుకు వెనకాడుతున్నారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేసిఆర్ గారి పాలనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అదనపు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడటంతోపాటు సకాలంలో రోగులకు వైద్య సేవలు అం దించేందుకు అవసరమైన వసతులను కల్పించానన్నారు. వైద్యశాలల్లో ప్రసూతి అయిన నిరుపేద తల్లులకు నాడు కేసీఆర్ కిట్లు అందజేస్తే నేడు ఆ ఊసే లేదన్నారు. ఆ పథకానికి పేరు మార్చారు కానీ లబ్ధిదారులకు మాత్రం ఏమీ అందించడం లేదన్నారు. కాన్పు అయిన పేద మహిళలు దవఖానాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. బడ్జెట్ లేదని కిట్లు పంపిణీ చేయకపోవడం దుర్మార్గమన్నారు. అలాగే కంటి వెలుగు పథకాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య కేంద్రాలలో ఖాళీ అయిన వైద్యులు, నర్సులు, లేబరేటరీ సాంకేతిక నిపుణుల పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలక ముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్రమ మట్టి తరలింపుపై రెవెన్యూ అధికారుల చర్య

- టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శివకోటేశ్వర్



ధర్మారం,జూలై10(ప్రజా జ్యోతి): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బంజేరుపల్లి గ్రామంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న ఓ టిప్పర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శివకోటేశ్వర్ అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న టిప్పర్‌ను అడ్డుకుని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అనుమతులు లేకుండా మట్టి తరలింపు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. స్థానికులు రెవెన్యూ అధికారుల చర్యను అభినందిస్తూ, అక్రమ మట్టి రవాణాను పూర్తిగా అరికట్టాలని కోరారు.

# 100 పడకల ఆసుపత్రి పై మాజీ ఎమ్మెల్యే డ్రామాలు

- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి పరుగులు
-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 24 గంటలు ప్రజలకు అందుబాటులో
- ఖండించిన మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి, జులై 10(ప్రజాజ్యోతి): వందపడకల పడకల ఆసుపత్రి నిర్మాణంపై క్రెడిట్ కొట్టేయడానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వచ్చి డ్రామాలు ఆడుతున్నారని చొప్పదండి మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో శాంక్షన్ పేపర్లు తప్ప ఒక్క పనీ జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అన్ని పనులు అభివృద్ధి పథంలో జరుగుతున్నాయని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో రూ. 37 కోట్ల 50 లక్షల నిధులతో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన జరిగిందన్నారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన ఎలక్ట్రికల్ వైరింగ్, ఫర్నీచర్ పనులు కూడా పూర్తి చేసి ఇంకో రెండు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యేఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 24గంటలు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని పనులను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఆయన కృషితోనే చొప్పదండిలో ఆరోగ్య, విద్య, రైతు సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ



అభివృద్ధి చూసి ఓర్వలేక గత ప్రభుత్వ పాలకులు కుట్రపూరితమైన, భయంతో కూడిన మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. "మళ్లీ అధికారంలోకి రాలేమనే భయంతోనే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు" అని విమర్శించారు. ఇలాంటి కుట్రలను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని హెచ్చరించారు. గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమిటో ప్రజలకు తెలుసన్నారు. ఇప్పుడు మాత్రం ఫోటోలకు పోజులు ఇచ్చి క్రెడిట్ కొట్టేయాలని చూడటం సిగ్గుచేటని అన్నారు. పదేళ్లలో వాళ్ళు చేసిన పనులు సున్నా అని, రెండు నెలల్లో ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, గుర్రం సుజిత్ రెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేశం, కనుమల్ల రాజశేఖర్, నాయకులు ముద్దం తిరుపతి గౌడ్, వడ్లూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ గంగయ్య



సుల్తానాబాద్, జులై 10:( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని స్వప్న కాలనీ, వైశ్య భవన్, పద్మనాయక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లను పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) గంగయ్య శుక్రవారం పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు నింపడం, వాటి డిజిటలైజేషన్ పనుల పురోగతిని పరిశీలించి, సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు), ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, బీఎల్‌వో సూపర్వైజర్లకు పనులను వేగవంతంగా, తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహాయ కేంద్రాల ద్వారా అవసరమైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్తు అంతా ఏఐ దే

– నోడల్ అధికారి మల్లారెడ్డి
– ప్రభుత్వ పాఠశాలలో ఏ ఐ డిజిటల్ తరగతులు ప్రారంభం



రామడుగు, జూలై 10, (ప్రజా జ్యోతి) భవిష్యత్తు అంతా ఏఐ దేనని నోడల్ అధికారి మల్లారెడ్డి అన్నారు. ప్రభుత్వం పాఠశాల ల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన అన్న అక్క మెంటర్షిప్ టీచింగ్ ఇంటర్ షిప్ కార్యక్రమం శుక్రవారం రామడుగు లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కేజీబీవీ,వెలిచాల ప్రభుత్వ పాఠశాలలో తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నోడల్ అధికారి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి రంగాన్ని ఏఐ ప్రభావితం చేస్తుందని భవిష్యత్తు అంతా ఏ మీదనే ఆధారపడి ఉంటుందని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను అధునాతన సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అన్న అక్క మెంటర్షిప్ ద్వారా విద్యార్థులకు సెప్టెంబర్ 30 వరకు తరగతులు బోధిస్తున్నారని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ కవిత, వెలిశాల ప్రధానోపాధ్యాయులు రాజరాజేశ్వరి, వెంకట సత్య ప్రకాష్,సమన్వయకర్తలు అర్జున్,శిరీష,నర్మదా,రాజు శిరీష,విక్టోరి యా రాణి,రిష్మిక తదితరులు పాల్గొన్నారు.



# వింత వ్యాధితో బాధపడుతున్న బాలుడికి రూ.5 వేల ఆర్థిక సాయం

అండగా ఉంటానని హామీ ఇచ్చిన 6 వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్



సుల్తానాబాద్, జూలై 10: (ప్రజాజ్యోతి) సుల్తానాబాద్ మున్సిపాలిటి ఆరవ వార్డుకు చెందిన వింత వ్యాధితో బాధపడుతున్న బాలుడికి ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో చికిత్సకు అవసరమైన సహాయ సహకారాలు కూడా అందిస్తానని కుటుంబానికి భరోసా కల్పించారు. ఆరవ వార్డుకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సిరికొండ నందిని కుమారుడు సిరికొండ మన్విత్ గత ఏడాది కాలంగా కవాసకి (ఖుఖుఖుఐఎ) వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో నందిని కౌన్సిలర్ భాకం సాయికిరణ్‌ను ఆశ్రయించింది. దీనికి స్పందించిన కౌన్సిలర్ తన సూచన మేరకు అనుచరులు ఆరేపల్లి కిరణ్, న్యాతరి దేవేందర్, ఆరేపల్లి హేమరాజు, చిలుముల స్టాలిన్ బాలుడి నివాసానికి వెళ్లి రూ. 5,000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా భాకం సాయికిరణ్ మాట్లాడుతూ, మన్విత్ పూర్తిగా కోలుకునే వరకు తన వంతు సహాయం కొనసాగిస్తానని, చికిత్సకు అవసరమైన సహాయాన్ని సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




సుల్తానాబాద్, జూలై 10:( ప్రజా జ్యోతి) రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సుల్తానాబాద్ మండలంలో శుక్రవారం విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ నాయకుడు తాండ్ర గౌతమ్ సాహూ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించి విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొన్నాల అరవింద్, తాళ్లపల్లి రాజు, వడే అరుణ్, పొన్నాల దినేష్, పొన్నాల రిషి, దరిపల్లి అక్షయ్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు పల్లె శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో భార్యాభర్తల గొడవ.. భర్త మృతి



సుల్తానాబాద్, జూలై10 (ప్రజాజ్యోతి): సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామ శివారు తుర్కకాశిపల్లిలో కుటుంబ కలహాలు ఓ వ్యక్తి ప్రాణం తీసిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. తుర్కకాశిపల్లికి చెందిన సయ్యద్ గోరేమియా (40)కు భార్య సయ్యద్ గోరిబీతో కొంతకాలంగా తరచూ కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంటి వద్ద మరోసారి ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో వారి కుమారుడు సయ్యద్ అలీ జోక్యం చేసుకోవడంతో గొడవ మరింత ముదిరింది. తల్లి, కుమారుడు కలిసి గోరేమియాపై దాడి చెయ్యగా. చేతులతో కొట్టడంతో పాటు ఇంటి ముందు ఉన్న మొరం రాయిని అతని ఛాతిపై ఎత్తి పడేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికులు వచ్చి వారిని అడ్డుకోవడంతో భార్య, కుమారుడు అక్కడి నుంచి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం గోరేమియా అపస్మారక స్థితిలో కనిపించగా పరిశీలించిన కుటుంబ సభ్యులు అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి తండ్రి సయ్యద్ మస్తాన్ ఫిర్యాదు మేరకు సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## యాదవ్ నగర్‌కు విద్యుత్ వెలుగులు



సుల్తానాబాద్, జూలై 10: (ప్రజా జ్యోతి) ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సహకారంతో సుల్తానాబాద్ మున్సిపాలిటీ 7వ వార్డులోని యాదవ్ నగర్, విజ్ఞాన్ పాఠశాల వీధిలో 14 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ చొరవతో చేపట్టిన ఈ పనులతో కాలనీవాసుల దీర్ఘకాల సమస్యకు పరిష్కారం లభించింది. పనులను మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల రాజమల్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, నాయకులు దాసరి విజయ్ కుమార్, రౌతు సూర్యం, అమ్ముల భూమయ్య పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి: ఆర్డీవో గంగయ్య



సుల్తానాబాద్, జూలై 10:( ప్రజా జ్యోతి ) ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్ఐఆర్ పురోగతిని పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఎస్ఐఆర్ దరఖాస్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించి పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఫారాలు సమర్పించాలని అధికారులు కోరారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, తహసీల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంఈఓ రాజయ్య, ఉపాధ్యాయులు, బీఎల్ఓలు పాల్గొన్నారు

# అభ్యాసన ఫలితాల సాధనకు ఆంగ్ల ఉపాధ్యాయులు కృషి చేయాలి

### – ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గడ్డం జగదీశ్వర్



మంథని, జూలై 10 (ప్రజాజ్యోతి): విద్యార్థుల్లో వినడం, మాట్లాడడం, చదవడం, సృజనాత్మకశీగా రాయడం వంటి వివిధ రకాల ఇన్నోవేటివ్ అభ్యాసన ఫలితాలు సాధించేందుకు ఆంగ్ల ఉపాధ్యాయులు కృషి చేయాలని ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) పెద్దపల్లి అధ్యక్షుడు గడ్డం జగదీశ్వర్ అన్నారు. గురువారం మంథని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల సబ్జెక్ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలోబి జగదీశ్వర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 2016వ సంవత్సరంలో ఏర్పడిన ఎల్టా అధ్వర్యంలో ఉపాధ్యాయులకు సృజనాత్మక బోధన వ్యూహాలు, టెక్నాలజీ వినియోగం, కంటిన్యూఎస్ ప్రొఫెషనల్ డెవెలప్మెంట్ కార్యక్రమాలు చేపడుతూ ఉపాధ్యాయుల బోధనా వ్యూహాలు పెంపొందించుటకు తోడ్పడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆంగ్ల భాషాభివృద్ధికి పాఠ్యాంశాల అభ్యాసన ఫలితాలు (లెర్నింగ్ ఔట్కమ్స్) సాధించుటకు, పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండికేటర్స్ పై శ్రద్ధ వహించి చక్కని పీరియడ్ ప్లాన్స్ తరుచేసుకొని ఎల్టా సబ్జెక్ ఫోరమ్ అధ్వర్యంలో విద్యార్థులకు రీడింగ్ కాంప్రహెన్షన్ నైపుణ్యం పెంచుటకు విద్యార్థులను ఇండిపెండెంట్ లెర్నర్స్ గా, వారు చదివినది మళ్లీ అర్థవంతంగా మాట్లాడేలా, చదివిన అంశాలు సృజనాత్మక రచనల రూపంలో వ్రాసేలా బోధనా వ్యూహాలు రూపొందించుకొని బోధన చేయాలన్నారు. ఆగస్టు మొదటి వారంలో జరుగనున్న ఆంగ్ల సబ్జెక్ సృజనాత్మక పోటీల ఈవెంట్ కి విద్యార్థుల ఆంగ్ల భాషాభివృద్ధికి స్పెల్ బి, వన్ మినిట్ ఇంగ్లీషు, ఉపన్యాస పోటీలు, జి.కె. టెస్ట్, స్టేజ్ పెర్ఫార్మెన్స్ సృజనాత్మక నాటికల పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా అధ్యక్షుడు గడ్డం జగదీశ్వర్ తెలిపారు. ఈ నెల రిటైరు కాబొతున్న నాగారం ఆంగ్ల ఉపాధ్యాయుడు పి. శ్రావన్ ను ఎల్టా అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎల్టా ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు, ఉపాధ్యక్షులు గసికంటి రమేష్, ఎస్. రజనీ వందన, ట్రెజరర్ బి. లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. శేషాద్రి ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సిహెచ్. రాజ్ కుమార్, ఏ. సతీష్, ఇ. విఠల్ రావు, కడవేరుగు శ్రీనివాస్, ఏ.గీతారాణి, ఎం.లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతుల ఆవేదనను వెలుగులోకి తెస్తే

# జర్నలిస్టులకు బెదిరింపులా..?

### – వార్త తొలగించాలని ఒత్తిడి చేసిన కాంగ్రెస్ నాయకుడి పై పోలీసులకు ఫిర్యాదు



జమ్మికుంట, జూలై10 (ప్రజాజ్యోతి): వృద్ధ దంపతుల సమస్యను ప్రజలకు తెలియజేస్తూ వార్త ప్రసారం చేసినందుకు తనను ఫోన్‌లో బెదిరించారని తెలుగు భూమి ఛానల్ రిపోర్టర్ ఎంఏ రషీద్ జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఇటీవల ఇద్దరు వృద్ధ దంపతులు తమకు జరుగుతున్న అన్యాయం గురించి మీడియాను ఆశ్రయించగా, వారి ఆవేదనను ప్రతిబింబిస్తూ తెలుగు భూమి ఛానల్‌లో వార్త ప్రసారం చేశారు. ఈ వార్తపై స్పందించిన కాంగ్రెస్ నాయకుడినని చెప్పుకుంటున్న దొమ్మటి వెంకన్న వెంకటేశ్వర్లు తనకు ఫోన్ చేసి, "వెంటనే ఆ వార్తను డిలీట్ చేయాలి... లేదంటే బాగుండదు" అంటూ బెదిరించినట్లు రషీద్ ఆరోపించారు. దొమ్మటి వెంకన్న నుంచి తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తమకు పోలీసు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో కోరారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యలను, బాధితుల ఆవేదనను సమాజం ముందు ఉంచడం మీడియా ప్రధాన బాధ్యత అని, అలాంటి వార్తలను ప్రసారం చేసినందుకు జర్నలిస్టులను బెదిరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు. జర్నలిస్టుల భద్రత, భావ ప్రకటనా స్వేచ్ఛపై ఇలాంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఫిర్యాదుపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని స్థానిక జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి. "బాధితుల పక్షాన నిలబడి వార్త రాయడం నేరమా..? ప్రజల గొంతుకగా నిలిచే జర్నలిస్టులను బెదిరించడం ఎంతవరకు సమంజసం..?" అనే ప్రశ్నలు ప్రస్తుతం జమ్మికుంటలో చర్చకు దారితీశాయి.

## ఇల్లందకుంటలో నార్కోటిక్ డాగ్‌తో విస్తృత తనిఖీలు



ఇల్లందకుంట, జూలై 10 (ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట మండలంలో శుక్రవారం నార్కోటిక్ డాగ్ సహాయంతో కిరాణా దుకాణాలు, హోటళ్లు, పాన్ షాపుల్లో ఇల్లందకుంట పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కాంత్రి కుమార్ మాట్లాడుతూ... కరీంనగర్ సిపి గౌస్ అలం ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాల్లో నార్కోటిక్ డాగ్ సహాయం తో అనుమానిత హోటల్స్, కిరణం షాప్స్, ఇతర షాప్స్ లలో గంజాయి వంటి మత్తు పదార్థాలు కోసం పరిశీలించారు.. గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయం, వినియోగం, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజానికి, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జూలై 24 నిర్దేశిత గడువు లోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి.

## – కమీషనర్ ప్రఫుల్ దేశాయ్.





**కరీంనగర్ కార్పొరేషన్, జులై 10(ప్రజాజ్యోతి ):–** ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను మరింత మెరుగు పరిచి...వేగవంతంగా నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలోని కళాభారతి వేదికగా శుక్రవారం బిఎల్ఓ సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఆన్ లైన్ లో వివరాల నమోదు, క్షేత్రస్థాయి విధులలో ఎదురవుతున్న సమస్యలు తదితర విషయాల పై సుదీర్ఘంగా చర్చించారు. మరో వైపు కొత్తపల్లి ఎంపిడివో కార్యాలయంలో రూరల్ ఏరియా బిఎల్ఓ సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులతో కూడ సమీక్షా సమావేశం నిర్వహించారు. రూరల్ పరిధిలో ప్రత్యేక ఓటర్ల సవరణ మ్యాపింగ్ ప్రక్రియ జరుగుతున్న తీరు ఆన్ లైన్ వివరాల నమోదు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేస్తూ... ప్రక్రియ వేగవంతం ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియకు 14 రోజుల గడువు మాత్రమే ఉన్నందున... బిఎల్ఓ సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులు భాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. బూత్ లెవల్ అధికారులను ఫీల్డ్ లెవల్ లో మానిటరింగ్ చేస్తూ... ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు బూత్ లెవల్ అధికారులకు అదనంగా నగరపాలక సంస్థ కు చెందిన సానిటేషన్, రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాల సిబ్బందిని సపోర్టింగ్ స్టాఫ్ గా నియమించినట్లు తెలిపారు. సపోర్టింగ్ స్టాఫ్ సహాకారంతో బిఎల్ఓ లు ప్రక్రియను మరింత మెరుగు పరిచి పూర్తి చేయాలన్నారు. ఇచ్చిన నిర్దేశిత గడువు కంటే ముందస్తుగా జులై 20 లోపు ప్రక్రియ మొత్తం పూర్తికావాలని ఆదేశించారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు ఉన్నా వెంటనే అధిగమించాలన్నారు. ప్రతి బిఎల్ఓ ప్రతి రోజు 200 లకు పైగా ఎన్యుమరేషన్ ఫారాల సేకరించి...ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. బూత్ వారిగా ప్రత్యేక ఓటర్ సవరణలో ఒక్క అర్హత కలిగిన ఓటు తప్పిపోకుండ జాగ్రత్తలు వహించి పారదర్శకంగా జాబితా తయారు చేయాలన్నారు. పర్మినెంట్ షిఫ్టింగ్ ఓట్ల పై దృష్టి పెట్టి ఒకటికి రెండు సార్లు పర్యవేక్షించాలన్నారు. ప్రక్రియను వేగవంతం పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. ?ఈ సమావేశంలో అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ రాజ్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# తుంగుర్ లో ఘనంగా 'దుర్గ భవాని రికార్డింగ్ స్టూడియో' ప్రారంభం!

**ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ మల్లిక్ తేజ్, నటుడు భోగే అశోక్**

**గల్ఫ్ కష్టాల నుంచి సొంత ఊరిలో స్వయం ఉపాధి వైపు అడుగులు వేసిన యూట్యూబర్ శ్రీనివాస్**



బీర్‌పూర్ మండలం తుంగుర్ గ్రామంలో సరికొత్త సాంకేతిక హంగులతో నూతనంగా ఏర్పాటు చేసిన 'దుర్గ భవాని రికార్డింగ్ స్టూడియో' అత్యంత ఘనంగా ప్రారంభమైంది. తుంగుర్ గ్రామానికి చెందిన ప్రముఖ యూట్యూబర్, గల్ఫ్ రిటర్నీ శ్రీనివాస్.. పరాయి దేశంలో మగ్గడం కంటే సొంత ఊరిలోనే స్థిరపడాలనే దృఢ సంకల్పంతో ఈ స్టూడియోను ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ మల్లిక్ తేజ్, ప్రముఖ నటుడు భోగే అశోక్ హాజరై, రిబ్బన్ కట్ చేసి స్టూడియోను అధికారికంగా ప్రారంభించారు.

**గల్ఫ్ కష్టాలు చూసి.. ఇక్కడే స్థిరపడాలని: శ్రీనివాస్**

ఈ సందర్భంగా స్టూడియో అధినేత, మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. గల్ఫ్ దేశాలలో ఎన్నో కష్టాలు పడ్డానని, చాలీచాలని జీతాలతో ఎంతో కాలం వెల్లదీశానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై పరాయి దేశంలో కష్టపడటం కంటే, తన సొంత ఊరిలోనే తనకు నచ్చిన రికార్డింగ్ రంగంలో ఉపాధి పొందుతూ స్థిరపడాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తుంగూరు గ్రామంలో దుర్గాదేవి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయని, ఆ ఆ ఉత్సవాలను చూసిన తర్వాత ఒక నిర్ణయానికి వచ్చానని.. ఆ దుర్గామాత ఆశీస్సులతో, దుర్గా లాయర్ స్వామి దీవెనలతోనే ఈ 'దుర్గ భవాని రికార్డింగ్ స్టూడియో'ను ప్రారంభించామని వెల్లడించారు.

**కళాకారులకు, రాజకీయ నాయకులకు అద్భుత అవకాశం**

జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల ప్రజలకు, ప్రైవేట్ ఆల్బమ్స్ చేసే కళాకారులకు, రాజకీయ నాయకులకు మరియు ప్రముఖులకు వారి అవసరాలకు తగ్గట్టుగా ప్రచార గీతాలను, భక్తి పాటలను, ప్రైవేట్ సాంగ్స్‌ను అత్యుత్తమ క్వాలిటీతో ఇక్కడ రికార్డ్ చేసి అందిస్తామని శ్రీనివాస్ పేర్కొన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల కళాకారులు ఈ సరికొత్త రికార్డింగ్ హంగుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ సరికొత్త ప్రయత్నానికి ఉమ్మడి జిల్లాల ప్రజల ఆశీస్సులు, మద్దతు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, కళాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సింగర్ రచయిత క్రాంతి కుమార్, ప్రముఖ షార్ట్ ఫిలిం డైరెక్టర్ రచయిత యాక్టర్ భోగే అశోక్, దుర్గా లాయర్ సేవా సమితి అధ్యక్షుడు మధు అయ్యవారు, శ్రీ కృష్ణ ఫౌండేషన్ అధినేత ఓగుల అజయ్, ఆడెపు రవి, మిట్టపెల్లి శ్రీనివాస్, ఆడెపు వెంకటేష్, ఆడెపు అశోక్, బండారి వెంకటేష్, అంజి ఎడిటర్లు, నటులు, గ్రామ పెద్దలు, యువత మరియు స్థానిక ప్రజలు పాల్గొని, శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# కృషి విజ్ఞాన కేంద్ర ఆధ్వర్యంలో నవధాన్యాల వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన.



**జమ్మికుంట. జులై 10 ( ప్రజాజ్యోతి ):** ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ లో భాగంగా శుక్రవారం సైదాబాద్ గ్రామంలో జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతాప్ స్వరూప నవధాన్యాల ఫీల్డ్ వద్ద క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమార్ నవధాన్యాలు చల్లుకోవడం వల్ల కలిగే ఉపయోగాల గురించి రైతులకు వివరించారు.. 9 నుంచి 30 రకాల నవధాన్యాలు చల్లుకున్నట్లయితే వాటి వేళ్ళ నుండి వేరు బుడిపెలు వేర్లపై ఏర్పడే ప్రయోజనకరమైన సూక్ష్మ జీవులు నత్రజనిని స్థిరీకరించే రైజోబియం వంటి బాక్టీరియాకు ఆశ్రయం ఇస్తాయని క్లుప్తంగా రైతులకు తెలిపారు. చల్లిన నవధాన్యాలను 35 నుండి 40 రోజుల మధ్యలో పొలంలో కలియదున్నలని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ఫీల్డ్ కో–ఆర్డినేటర్స్ దాట్ల రమాదేవి, రాము , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ తనిఖీలు



(కోరుట్ల, ప్రజాజ్యోతి, జూలై 10) కోరుట్ల మండలంలోని పాలు ఎరువుల దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ టీం సోదాలు నిర్వహించారు. ఆయా దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు, ఈ ఫోస్ యంత్రాలు, ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు పనితీరును పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా కోరుట్ల మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు యూరియా, డీఏపీ అవసరం కాబట్టి వీటిని అందుబాటులో ఉంచుతూ ఎమ్మార్పీకే అమ్మాలని దుకాణదారులకు సూచించారు. సబ్సిడీ యూరియాను వ్యవసాయేతర అవసరాలకు విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కంది పంటలో విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన



**కథలాపూర్, జులై 10(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలంలోని వ్యవసాయ విస్తరణాధికారులు శుక్రవారం తమ క్లస్టర్ పరిధిలోని పలు గ్రామాల్లో రైతులకు కంది పంట విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. జాతీయ ఆహార భద్రతా పథకం కింద పంపిణీ చేసిన విత్తనాలను భూషణీరావుపేట, తాండ్రియాల, సిరికొండ, ఇప్పపల్లి, దూబార్ గ్రామాల రైతుల పొలాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా విత్తనాలను థైరామ్ వంటి శిలీంద్రనాశినులతో కిలో విత్తనానికి 2 గ్రాములు లేదా ట్రైకోడెర్మా విరిడితో శుద్ధి చేయాలని సూచించారు. దీంతో నేల, విత్తనాల ద్వారా వ్యాపించే వేరుకుళ్ళు, వడలు తెగుళ్లను సమర్థవంతంగా నివారించవచ్చని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు సుష్మశ్రీ, హరీష్, సంధ్యారాణి, మౌనిక, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.